


హాస్టల్ విద్యార్థిని అదృశ్యం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల చదువుతున్న హాస్టల్ విద్యార్థి అదృశ్యమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా పులిచెర్లకు చెందిన సంధ్యారాణి తిరుపతి టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీపద్మావతి డిగ్రీ మహిళా కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఆదివారం ఉదయం నుంచి విద్యార్థిని కనిపించకపోవడంతో హాస్టల్ సిబ్బంది అధికారులు చుట్టుపక్కల విచారించారు. ఆచూకీ తెలియకపోవడంతో ఎస్వీ క్యాంపస్ పోలీసులను ఆశ్రయించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పని ఒత్తిడితో....

ఆగిన.. ఆర్టీసీ డ్రైవర్ గుండె

గ్యారేజ్ ఎదుట సీఐటీయూ, గ్రామస్తుల ఆందోళన



గుండెపోటుతో మరణించిన డ్రైవర్ ధనరాజ్ (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పని ఒత్తిడిని తట్టుకోలేక ఓ ఆర్టీసీ డ్రైవర్ గుండె ఆగింది.. సార్ నా డ్యూటీ అయిపోయింది..! నాకు ఆరోగ్యం బాలేదు.. నేను ఇంటికి పోవాలి.. రేపు నాకు సెలవు దినం, ఆ మరుసటి రోజు కోర్టు వాయిదా ఉంది కనుక లీవు కావాలని ఆ డ్రైవర్ మొత్తుకున్నా వినని ఆర్టీసీ అధికారులు మరో 24 గంటలు అదనపు డ్యూటీ వేశారు. తీరా ఆ అదనపు డ్యూటీ పూర్తి చేసుకున్న డ్రైవర్ కాట్రపల్లి ధనరాజ్(44) గ్యారేజీలోనే గుండె పోటుతో కుప్పకూలాడు. ఆసుపత్రికి తీసుకెళ్లే లోపే విగతజీవిగా మారాడు. ఈ విషాద ఘటన శనివారం అర్ధరాత్రి శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో చోటు చేసుకుంది. వివరాల్లోకి పోతే

కేవీబీపురం మండలం, రాయపేడు గ్రామానికి చెందిన కాట్రపల్లి ధనరాజ్ గత 18 సంవత్సరాలుగా శ్రీకాళహస్తి ఆర్టిసి డిపో పరిధిలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 6:30 గంటలకు శ్రీకాళహస్తి- తిరుమలకు డ్యూటీ ఎక్కాడు. అదే రోజు రాత్రి 9 గంటలకు విధులు ముగించుకున్నాడు. అయితే మరో రోజు కూడా డ్యూటీ చేయాలంటూ ఆర్టీసీ అధికారులు ధనరాజ్‌పై ఒత్తిడి తెచ్చారు. సార్ నాకు ఆరోగ్యం బాలేదు. ఇంటికి పోతాను. రేపు నాకు హాఫ్ ఉంది. ఇంకో రోజు కూడా సెలవు కావాలని మొత్తుకున్నా అధికారులు వినకుండా ధనరాజుకు మళ్లీ శ్రీకాళహస్తి- తిరుమల డ్యూటీ వేశారు. శనివారం రాత్రి 9 గంటలకు డ్యూటీ ముగించుకొని గ్యారేజీకి చేరుకున్న ధనరాజ్ గుండె పోటుకు గురై మతి చెందాడు. ఆయనకు గుండె పోటు వచ్చిన సమయంలో ఆర్టీసీ అధికారులు మెరుగైన చికిత్స కోసం అన్ని వసతులు ఉన్న ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లకుండా, ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారంటూ డ్రైవర్లు చెబుతున్న మాట. మెరుగైన వైద్యం అందించి ఉంటే ధనరాజ్ బతికేవాడేమోననీ, ఇక్కడ కూడా ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించాలంటూ డ్రైవర్లు బహిరంగంగానే మండిపడుతున్నారు. కాగా మతుడు ధనరాజుకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

రూ.50 లక్షల పరిహారం : సీఐటీయూ

డ్రైవర్ ధనరాజ్ కుటుంబానికి ప్రభుత్వం రూ.50లక్షలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సీఐటీయూ నాయకులు దాసరి జనార్ధన్, అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. డ్రైవర్ ధనరాజ్ మతికి నిరసనగా శ్రీకాళహస్తి ఏపీఎస్ఆర్టీసీ డిపో వద్ద రాయపేడు గ్రామస్తులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ అధికారుల వేధింపులు, పని ఒత్తిళ్ల కారణంగానే డ్రైవర్ ధనరాజ్ మతి చెందాడని ఆరోపించారు. శ్రీకాళహస్తి డిపో మేనేజర్ రాజవర్ధనారెడ్డి ఆదేశాల మేరకు ఎస్టిఐ మారయ్య డ్రైవర్లతో నిర్బంధంగా అదనపు డ్యూటీలు వేస్తూ, బెదిరింపులతో డబుల్ డ్యూటీలు వేస్తున్నాడని మండిపడ్డారు. వరుస డ్యూటీలు వేయడం వల్ల డ్రైవర్లు ఒత్తిడిని తట్టుకోలేక గుండుపోటుతో అనేక మంది డ్రైవర్లు మరణించిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే కోవలో డ్రైవర్ ధనరాజ్ మరణం కూడా జరిగిందనీ, దీనికి బాధ్యత ఆర్టీసీ యాజమాన్యం వహించాలని డిమాండ్ చేశారు. ధనరాజ్ కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారం చెల్లించడంతో పాటు అతని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు, సిఐటియు నాయకుల ఆందోళనలతో దిగివచ్చిన డిఎం రాజవర్ధనారెడ్డి డ్రైవర్ ధనరాజ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్టిఐ మారయ్యపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయడంతో ఆందోళనకారులు శాంతించారు. రాయపేడు గ్రామసర్పంచ్ బాలాజీ, మాజీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, యువజన నాయకుడు జగదీష్, సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, నాగరాజు, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.



గ్యారేజీ ఎదుట ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు గ్రామస్తులు

శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్‌కు ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు

గుండె సమస్యలున్న చిన్నారులకు ఆశాకిరణం




ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: టీటీడీ ఆధ్వర్యంలో తిరుపతిలో గల శ్రీపద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ ను ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ పీడియాట్రిక్ కార్డియాక్ సెంటర్‌గా గుర్తించి ఆసియా టుడే రీసెర్చ్ అండ్ మీడియా సంస్థ ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డును ప్రకటించింది. హైదరాబాదులో శనివారం సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ చేతులమీదుగా శ్రీపద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.శ్రీనాథ్ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.

గుండె సమస్యలున్న చిన్నారులకు ఆశాకిరణం

గుండె సమస్యలతో పోరాడుతున్న పిల్లలకు ఆశాకిరణంగా నిలుస్తున్న శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ 2021 అక్టోబరులో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభమైంది. టీటీడీకి చెందిన ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కింద ఈ ఆసుపత్రి నడుస్తోంది. ఇక్కడి డాక్టర్లు 23 నెలల వ్యవధిలో 1910 గుండె శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. పుట్టుకతో వచ్చే గుండె జబ్బులకు శస్త్రచికిత్సలతో పాటు ఆరు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించి చిన్నారులకు కొత్త జీవితాన్ని ప్రసాదించారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారికి ఉచిత చికిత్సలు అందిస్తున్నారు. రాష్ట్రంతోపాటు ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలు, బంగ్లాదేశ్ తదితర దేశాల నుండి చిన్నారులు ఇక్కడ వైద్యం పొందారు. ఇక్కడ శస్త్రచికిత్సలు విజయవంతం అవుతుండడం డాక్టర్ల అంకితభావాన్ని సూచిస్తోంది. మరింత మంది చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న సత్సంకల్పంతో రూ.250కోట్లతో మరో పీడియాట్రిక్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణాన్ని టీటీడీ ప్రారంభించింది. 350 పడకల సదుపాయం గల ఈ ఆసుపత్రిలో న్యూరాలజీ, నెఫ్రాలజీ, లివర్ డిసీజ్, హెమటో ఆంకాలజీ, తలసేమియా కోసం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్, మల్టీ-ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్ సహా మొత్తం 14 పీడియాట్రిక్ సూపర్ స్పెషాలిటీ వైద్యచికిత్సలు, ఎయిర్ అంబులెన్స్ అందుబాటులోకి రానుంది.

'సాహితీ శైలం' గ్రంథం ఆవిష్కరణ



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని తెలుగు అధ్యయనశాఖ విశ్రాంత ఆచార్యులు పేట శ్రీనివాసులురెడ్డి అభినందన సంచిక 'సాహితీ శైలం' గ్రంథాన్ని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఒక ప్రైవేట్ హోటల్‌లో ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ గ్రంథానికి సంపాదకులుగా డాక్టర్ కుమ్మెత లక్ష్మీనారాయణ రెడ్డి వ్యవహరించారు. ఈసందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ ఒక రచయితను అభినందిస్తూ ఆయన రాసిన గ్రంథాలలో తన పరిశోధక విద్యార్థులు సమీక్షించి పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇలాంటి గ్రంథాల వలన అనేకమంది రచయితలు వెలుగులోకి వస్తారన్నారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ పేటశ్రీ తిరుపతి అసిస్సాన్ని తన రచనలతో విస్తత ప్రచారం ద్వారా నిలబెట్టారన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి క్షేత్రంపై జరిగిన పరిశోధనలు లాగే శ్రీకాళహస్తి క్షేత్రంపై కూడా జరిగేటట్లు చూడాలని రచయితలకు సూచించారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ పేటశ్రీ రచించిన 'తిరుపతి కథలు' గ్రంథ్యాన్ని ఎమ్మెస్కో వాళ్ళు ప్రచురించారంటే ఆ గ్రంథం ప్రామాణికతను అర్థం చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మీసరగండ పాండు రంగరాజు, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, స్యూటా మాజీ అధ్యక్షులు ఆచార్య పుట్ట మునిరత్నం రెడ్డి, ఆచార్య పేట శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ యుజిసి మానవ వనరుల కేంద్రానికి

రూ. 40 లక్షలు మంజూరు

ప్రజాశక్తి - క్యాంపస్ :

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని యుజిసి మానవ వనరుల కేంద్రానికి యుజిసి నుండి రూ.40 లక్షల నిధులు మంజూరైనట్లు ఉపకులపతి ఆచార్య కె.రాజారెడ్డి తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరానికి గాను వివిధ కోర్సుల నిర్వహణ కోసం ఈ గ్రాంటు విడుదలైనట్లు వారు చెప్పారు. అధ్యాపకులకు, పరిశోధకులకు మెరుగైన శిక్షణ తరగతులను నిర్వహించాలని ఎస్వీయూ యుజిసి హెచ్ఆర్డిసి డైరెక్టర్ ఆచార్య ఆర్వీ విజయలక్ష్మికి దిశానిర్దేశం చేశారు. గ్రాంట్ మంజూరు పత్రాల్ని డైరెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, డీన్ అప్పారావు, కోదండ రామరెడ్డి పాల్గొన్నారు.

సిపిఆర్ కాస్మోస్ బుకింగ్ ప్రారంభం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: సిపిఆర్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కాస్మోస్ ప్రాజెక్ట్ బుకింగ్‌ను ఆదివారం ప్రారంభించారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని అంకుర హాస్పిటల్ వెనకవైపు పోస్టల్ కాలనీలో ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టును ఆ సంస్థ ఎండి వెంకట చలపతిరెడ్డి మాట్లాడుతూ 3.25ఎకరాల విస్తరణంలో 288యూనిట్ల సామర్థ్యంతో జిప్లస్ 8అంతస్తులతో మూడు బ్లాకులలో కాస్మోస్ నూతన అపార్ట్మెంట్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందులో స్విమ్మింగ్ పూల్, కాఫీ హౌస్, క్లబ్ హౌస్, క్రికెట్ పిచ్, విశాలమైన పార్కింగ్ ప్రదేశం, వద్ధులకు ప్రత్యేకంగా విశ్రాంతి గదులు, పిల్లలకు ఆటస్థలం, యోగా, జిమ్, తదితర అన్ని సౌకర్యాలతో సరికొత్త పద్ధతిలో ఆకర్షనీయంగా అపార్ట్మెంట్ నిర్మిస్తున్నామన్నారు. ప్రారంభం ఆపరాగా వారం రోజులు పాటు మొదటి 25 బుకింగ్లకు స్క్వేర్‌ఫీట్ రూ.4800లకే అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంస్థ డైరెక్టర్లు కాసి విశ్వనాథ్ రెడ్డి, లోకేష్, మాధవి, విషిత, ఆ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత, పౌష్టికాహారంపై కేంద్రం దృష్టి

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో సోము వీర్రాజు



ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: తిరుపతి నగరంలోని అలిపిరి బస్టాండు పరిసరాల్లో ఆదివారం జరిగిన పరిశుభ్రత సేవ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2014లో పరిశుభ్రతే సేవ అనే బాపూజీ స్వచ్ఛభారత్ అభియాన్ కలను సాకారం చేయాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. మన నివాస ప్రాంతాలను ప్రతి కార్యకర్త చెత్తను సేకరించి శుభ్రం చేస్తూ ప్రజలను పరిశుభ్రత వైపు ప్రేరేపించాలని కోరారు. జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ అభియాన్‌తోపాటు పరిశుభ్రత, పౌష్టికాహారంపై తమ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దష్టి సారిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాను ప్రకాష రెడ్డి, సామంచి శీనివాస్, ముని సుబ్రమణ్యం, పొనగంటి భాస్కర్, అజయ్ కుమార్, వర ప్రసాద్, డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు, జనార్ధన్ రెడ్డి, నర్సింహ్మా యాదవ్, ప్రేమ్ కూమార్, బాల భాస్కర్, డాక్టర్ నరేష్, నవీన్ రాయల్, నరేంద్రరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ అధికారులు చెంచయ్య, హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

తిరుమలలో స్వచ్ఛతాహి సేవ పాల్గొన్న జేఈవో



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు టీటీడీ ఆదివారం తిరుమలలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది. గోగర్భం డ్యాం సర్కిల్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం పాల్గొని స్వయం చీపుర పట్టి వీధులను శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఇ -2 జగదీశ్వర్ రెడ్డి, డిఎఫ్ఓ శ్రీనివాసులు, విజిఓ బాలిరెడ్డి, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహిలో భాగస్వాములు కండి: మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు

శ్రీకాళహస్తి: గాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛతాహి కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పిలుపునిచ్చారు. స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం కార్మికులు ఆదివారం తెట్టు నుండి కాసాగార్డెన్ సర్కిల్ వరకు శ్రీకాళహస్తి- నాయుడుపేట రోడ్డు వెంబడి పరిసరాలను శుభ్రం చేశారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు స్వయంగా చీపుర చేతపట్టి రోడ్లను శుభ్రం చేయడం గమనార్హం. చెత్తను రోడ్లపై పడకుండా మున్సిపల్ శాఖ అందజేస్తున్న ప్రత్యేక (తడి, పొడి)బుట్టలలో వేయాలని కమిషనర్ సూచించారు. పరిసరాలు అపరశుభ్రంగా ఉంటే కలిగే అనర్థాలను, స్వచ్ఛంగా ఉంచితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలను స్థానికులకు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ లలిత, ఏఈ సింధూ, శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

క్యాంపస్: గతవారం ప్రజాశక్తిలో ఎస్వీయూలో కనిపించని ఎన్ఎస్ఎస్ జాతీయ సేవాదినోత్సవాలు సెప్టెంబర్ 24న ఎస్వీయూలో జాతీయ సేవాపథకం దినోత్సవం నిర్వహించలేదని కథనం ప్రజాశక్తిలో ప్రచురితమైంది. దీని ఎఫెక్ట్‌తో కొంతమంది డిగ్రీ కళాశాల విద్యార్థులు పిలిపించి ఎన్ఎస్ఎస్ డైరెక్టర్, విసి ఆధ్వర్యంలో ప్రతిరోజు స్వీపర్లతో పరిపాలన భవనం నుంచి ప్రధాన గేటు వరకు పేపర్లతో పరిశుభ్రం చేసే ప్రాంతాన్ని తూతూ మంత్రంగా మ... మ ... అనిపించారు..




కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం దేశవ్యాప్తంగా జరుగుతున్న "స్వచ్ఛతాహి సేవ" కార్యక్రమాన్ని విసి ఆచార్య రాజారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మనం నివసిస్తున్న, చదువుకుంటున్న ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన కర్తవ్యమని అన్నారు. ఓరియంటల్ కళాశాల, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, పద్మావతి కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, బిఎస్ఆర్ కళాశాలల విద్యార్థులు ఎస్వీయూ పరిపాలన భవనం ఎదుట నుండి మెయిన్ గేటు వరకు శ్రమదానం చేసి శుభ్రం చేశారు. ఎస్వీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య పద్మనాభం, ఇంజనీరింగ్ విభాగ బాధ్యులు తాండవకష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు కేసుపై

స్పందించాల్సిన అవసరం లేదు

స్పీకర్ తమ్మినేని సీతారాం



ప్రజాశక్తి- తిరుమల: చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టుపై స్పందించాల్సిన అవసరం లేదంటూ స్పీకర్ తమ్మినేని సీతారాం ఎద్దేవా చేశారు. క్రిమినల్‌ని అరెస్ట్ చేశారని వ్యాఖ్యానించారు. ఇంకా దర్యాప్తు పూర్తవ్వకుండా, కనీసం కోర్టుల్లో కూడా ఎటూ తేలకముందే స్పీకర్ పదవిలో ఉండి క్రిమినల్‌ని అరెస్ట్ చేశారని వ్యాఖ్యానించడం చర్చగా మారింది. తిరుమల శ్రీవారిని స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. టీడీపీ సభ్యులు అసెంబ్లీలో ప్రవర్తించిన తీరుని ప్రజలందరూ చూశారని, టీడీపీ సభ్యుల ప్రవర్తనను మీడియా సమర్థిస్తుందా? అని ఎదురు ప్రశ్నించారు. శతిమించిన వ్యవహారాన్ని ప్రజలు క్షమించరని సీతారాం అన్నారు. గతంలో ఎందరో ప్రతిపక్ష సభ్యులు.. అసెంబ్లీలో ఎంతో గౌరవప్రదంగా వ్యవహరించారని, ప్రతిపక్ష సభ్యులు వేసే ప్రశ్నలకు ప్రభుత్వానికి నరాలు తెగిపోయేవని అన్నారు. రాజకీయాలు చౌకబారు అయ్యాయంటూ మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలు నిజమేనని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజాధనాన్ని లూటీ చేసిన ఎందరో రాజకీయ నాయకులని గతంలో అరెస్ట్ చేశారని తమ్మినేని సీతారాం అన్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అరెస్ట్ అయ్యారని ఉదాహరణగా తెలిపారు.

ఎన్ఎఫ్‌హెచ్ఆర్ కౌన్సిల్

రాష్ట్ర ఉపకార్యదర్శిగా బుజ్జి బాబు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉప కార్యదర్శిగా తిరుపతికి చెందిన వి. బుజ్జి బాబును నియమిస్తున్నట్లు ఆ కౌన్సిల్ బోర్డ్ ఆఫ్ సెక్రటరీ డాక్టర్ బివై ఏ శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించడం చైల్డ్, ఫ్యామిలీ, మానవహక్కుల పరిరక్షణ కోసం బుజ్జిబాబు పనిచేయనున్నారు. రెండు సంవత్సరాలు పాటు ఈపదవిలో బుజ్జిబాబు కొనసాగనున్నట్లు తెలిపారు. ఆయన చేపట్టిన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు పరిశీలించి ఆయనను ఈపదవికి ఎంపిక చేసినట్లు శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుజ్జి బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ పదవికి వన్నె తెచ్చే విధంగా మానవ హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు. తన పట్ల విశ్వాసంతో పదవిని అందించిన నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ బోర్డు కార్యదర్శి శ్రీనివాసరెడ్డికి, నేషనల్ కౌన్సిల్ చైల్డ్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఉప కార్యదర్శి సరస్వతిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జిల్లాలో విస్తృతంగా ధర్మ ప్రచారం

ఇంటర్వ్యూ



ప్రజాశక్తి- తిరుపతి (మంగళం):

భావితరాలకు ధర్మరక్షణ, భారతీయ సాంప్రదాయం, మన పురాణ సాంప్రదాయాలను అందించాలనే ముఖ్యఉద్దేశ్యంతో దేవదాయ ధర్మదాయశాఖ ఎల్లపుడూ పనిచేస్తుందని తిరుపతి జిల్లా దేవదాయ ధర్మదాయశాఖ అధికారి పుట్టా రామకృష్ణారెడ్డి తెలిపారు. ప్రస్తుతం ధర్మ ప్రచారం, నూతన జిల్లాగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో దేవదాయ ధర్మదాయ శాఖ పనితీరు, టీటీడి శ్రీవాణి ట్రస్టు నిధులతో జరుగుతున్న ధర్మ ప్రచార కార్యక్రమాలు, ఆలయాల నిర్మాణంపై ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించింది.

ప్రజాశక్తి: తిరుపతి జిల్లాగా వ్యవస్థీకృతమైన తరువాత ఆలయాల్లో దూపదీప నైవేద్యాలకు ఇబ్బందులు వచ్చాయా..?

అధికారి: తిరుపతి జిల్లాగా ఏర్పడిన తరువాత పలు ఆలయాల్లో దూపదీప నైవేద్యాల్లో చిన్నపాటి ఇబ్బందులు వచ్చినమాట వాస్తవమే. జిల్లాల విభజన అనంతరం ఆయా ఆలయాల నిర్వహణకు ఏర్పాటు చేసిన బ్యాంకుల ఐఎఫ్ఎస్‌సి కోడ్‌ల మార్పు వంటివాటితో చిన్నపాటి సమస్యలు వచ్చాయి. ఇప్పుడు అన్ని సద్దుకున్నాయి. యథావిధిగా ఆలయాల్లో దూపదీప నైవేద్యాల నిర్వహణకు ఒక్కో ఆలయానికి రూ.5వేలను ఇస్తున్నాం.

ప్రజాశక్తి: తిరుపతి జిల్లాలో ఎండోమెంట్ శాఖ పరిధిలో ఎన్ని ఆలయాలున్నాయి?

అధికారి: నూతన తిరుపతి జిల్లాలో 6ఏ (కోటి రూపాయలకు పైబడి ఆదాయం ఉన్న ఆలయాలు)10, 6బి (25 లక్షలలోపు ఆదాయం ఉన్న ఆలయాలు)-38, 6సి (2 లక్షలలోపు ఆదాయం ఉన్న ఆలయాలు) 65, 6డి(మఠాలు వంటివి, ఆదాయం పరిగణలోకి తీసుకోరు) 07 మొత్తం 120 ఆలయాలు ఉన్నాయి.

ప్రజాశక్తి: జిల్లాలో దేవదాయ ధర్మదాయ శాఖకు ఎంత భూమి ఉంది? దేవదాయ ధర్మదాయ శాఖ భూములు చాలా వరకు వివాదాల్లో ఉన్నాయి?

అధికారి: తిరుపతి జిల్లాలో దేవదాయ ధర్మదాయశాఖకు దాదాపుగా 16,900 ఎకరాల భూములున్నాయి. వాస్తవానికి కోంత భూములకు సంబంధించి మాత్రమే ఎండోమెంట్ ట్రిబ్యూనల్, రాష్ట్ర హైకోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. తప్పకుండా చాలా వరకు కొన్ని సంవత్సరాలు కోర్టుల్లో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవవడం జరిగింది.

ప్రజాశక్తి: కామన్ గుడ్ ఫండ్ నిధులతో కార్యక్రమాలు చేస్తున్నారా?

అధికారి: దాదాపుగా 30 కోట్ల రూపాయల కామన్ గుడ్ ఫండ్, టిటిడి వారి సహకారంతో శ్రీవాణి ట్రస్ట్ నిధులను ఎస్సీ, ఎస్టీ, బీసి, ఫిషరీస్ నివాసముండే ప్రాంతాల్లో దాదాపు 140 గ్రామాలను ఎంపిక చేసి అక్కడ 140 దేవాలయాలను నిర్మిస్తున్నాం. ఒక్కో ఆలయానికి రూ.10లక్షలను ఖర్చు చేస్తున్నాం. దెబ్బతిన్న ఆలయాలను బాగు చేస్తున్నాం.

ప్రజాశక్తి: రాష్ట్ర పండుగగా జాతరలు ఎక్కడేక్కడ చేస్తారు?

అధికారి: రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి గంగమ్మ జాతర, వెంకటగిరి పోలేరమ్మ, సూళ్ళురుపేట చెంగాలమ్మ జాతరలను అధికారికంగా నిర్వహస్తోంది.

ప్రజాశక్తి: దేవదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో ధర్మప్రచార కార్యక్రమాలను చేస్తున్నారా?

అధికారి: మా శాఖ ఆధ్వర్యంలోనే ప్రస్తుతం ధర్మ రథాలతో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు వారు కోరిన విధంగా దేవునికి కళ్యాణోత్సవం, అభిషేకాలు చేస్తున్నాం. ధర్మప్రచార వాహనాలను అన్ని మారుమూల ప్రాంతాలకు వేళ్లేలా కార్యచరణ చేశాం.



ఉద్యమానికి చిహ్నం బొద్దు చౌక

ఆక్రమణ నుంచి రక్షించాలి..



ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు అది క్విట్ ఇండియా ఉద్యమం జోరుగా సాగుతున్న సమయం.. స్వాతంత్య్ర సమర యోధులు, జాతి పిత మహాత్మాగాంధీ ఒక్క మంటే భాగంగా గూడూరుకు చేరుకున్నారు. పాత గ్రాండ్ ట్రంక్ రోడ్డు (జీఎన్) మార్గంలో ఉద్యమం చేసే క్రమంలో అప్పుడు గూడూరు గ్రామంలో ఉన్న తరుణంలో ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి వేతళ్లకులు, ప్రజలు తండోపతండాలుగా వచ్చారు. అక్కడే గాంధీ దీపం వెలిగించి ఆ వెలుతురులోనే మాట్లాడారు. అక్కడే విశ్రమం చారు. అప్పటి నుంచి అప్రాంతాన్ని కి అప్పుడే గాంధీ మండపం 'బొద్దుచౌక'గా నామకరణం చేశారు. ఆ ప్రదేశంలో గాంధీకి గుర్తుగా మండపం నిర్మించారు. ఇదంతా సుమారు 100 ఏళ్ల క్రితం సంగతి. అప్పట్లో ఏ సమావేశం, చర్చ సదస్సు జరగాలన్నా ఆ ప్రాంతంలోనే నిర్వహించే వారు. ఈ మండపం వద్ద గూడూరు గ్రామ పంచాయతీ, పుర పాలక సంఘం ఏర్పాటు వరకు జమాబందీ చేసేవారు. ఆ ప్రదేశాన్ని ఇప్పుడు ఆక్రమణ దారులు పట్టపగలే ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని గూడూరు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

తిరుపతి వెస్ట్ రైల్వే స్టేషన్లో ఏక్ తారీఖ్ ఏక్ గంటా ఏక్ సాత్

ప్రజాశక్తి - క్యాంపస్ : యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ సూచనల ప్రకారం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 02 వరకు స్వచ్ఛతా హి సేవా ప్రచారంలో భాగంగా పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, తిరుపతిలోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ 7,11,14,15 ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థి వాలంటీర్లు స్టేషన్ పరిసరాలను శుభ్రం చేస్తూ శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్ పి గురుమూర్తి, ప్రొఫెసర్ అభినవ్ రెడ్డి, గుంతకల్ అసిస్టెంట్ డివిజనల్ రైల్వే మేనేజర్ యు. సుధాకర్, తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కె. సత్యనారాయణ, హెల్త్ ఇన్స్పెక్టర్ వై. వేణుగోపాల్ రావు, రైల్వే సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య విద్యావతి, డా. మాధవి, డా. పద్మావతి, డా. యువశ్రీ, వజీహభాను, విద్యార్థినిలు పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి రక్షించండి..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): 2018లో ఎన్టీఆర్ గృహకల్పన ద్వారా చంద్రగిరి ఇందిరమ్మ కాలనీ సర్వే నెంబర్ 1115లో రెండు సెంట్లు స్థలాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం బేస్ మెంట్ను కూడా హౌసింగ్ ద్వారా నిర్మించుకొని 20 వేల రూపాయలు కూడా పొందామని బాధితురాలు లిల్లీ పుష్ప తెలిపారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆయితే జీవేల చంద్రగిరి కాపు వీధికి చెందిన టిడిపి నాయకుడు తులసి కర్ణాటక రాష్ట్రానికి చెందిన దేవి శ్రీ అలియాస్ సెల్వి అనే మహిళకు తనకు మంజూరు చేసిన పట్టా స్థలాన్ని చూపించి అమ్మేశారని చెబుతున్నారని, దీనిపై స్థానిక ఎమ్మార్వో ను కలిసిన, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్థలాన్ని ఎలా అమ్ముతారు అని తులసిని ప్రశ్నిస్తే కుల దూషణలు చేస్తున్నారని, నీకు దిక్కున చోట చెప్పుకో అని బెదిరిస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. తమకు కేటాయించిన స్థలాన్ని తమకు దక్కేలా రెవెన్యూ ఉన్నత అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లిల్లీ పుష్ప

జ్వరాలు సోకితే వెంటనే వైద్యం చేయించుకోవాలి

ప్రజాశక్తి -దొరవారిసత్రం: జ్వరాలు సోకితే వెంటనే వైద్యం చేయించుకోవాలని వైద్య సిబ్బంది రోగులకు సూచించారు. మండల పరిధిలోని మైలాంగం గ్రామం లో జ్వరాలు సంభవిస్తున్న నేపథ్యంలో ఆదివారం నెలబల్లి విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది ఆ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం ఉన్న రోగులకు రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేశారు. రోగం స్థాయి తగ్గని పరిస్థితుల్లో వెంటనే పీహెచ్సీ కి వచ్చి జ్వరం నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబంలో పరిసరాల పరిశుభ్రత పాటించి, దోమల ఉత్పత్తికి అస్కారం లేకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీళ్లను తాగాలని సూచించారు. వైద్య శిబిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ తస్లీమ్, హెల్త్ అసిస్టెంట్ విజయ్ కుమార్, సచివాలయ ఏఎన్ఎం రమణమ్మ, ఆశా కార్యకర్తలు నిరోషా, సుభాషిని పాల్గొన్నారు.



వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి - క్యాంపస్ : 'ఆదరణ వృద్ధాశ్రమం'లోని వృద్ధుల నిర్దేశిస్తూ నేటితరం వృద్ధులపై ఏ విధంగా వ్యవహరించాలో మహిళా విశ్వ విద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.రాణి వివరించారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం జరుపుకోవడం ద్వారా వృద్ధుల జీవన గుర్తించడం మే కాకుండా వారి సమస్యలను గురించి చర్చించవలసిన ఆవశ్యకతను వివరించారు.

వయో వృద్ధులను గౌరవించాలి: ఆర్డివో

ప్రజాశక్తి -గూడూరు : వయోవృద్ధులకు తమ బిడ్డలు అండగా ఉండి వారిని గౌరవించి సన్మానించుకోవాల్సిన బాధ్యత విధిగా ఉండాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గూడూరు డివిజన్లోని సీనియర్ సిటిజన్లను ఆర్డీఓ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పెద్దలను, వృద్ధులను గౌరవించాలన్నారు. వృద్ధుల అనుభవాలు భవిష్యత్ తరాలకు పునాది, నిఘంటువు లాంటివి అన్నారు. ప్రతి ఒక్కరూ వృద్ధులు, తమకంటే చిన్నవారితో స్నేహాలు చేయాలని సూచించారు. వారి అనుభవాలు సమాజానికి భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. బిడ్డలు బంగారం,ఆస్తి కోసం తమ తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మైంటెనెన్స్ యాక్ట్ ప్రకారం తల్లిదండ్రులకు రక్షణ కల్పించి బిడ్డలకు నోటీసులు ఇచ్చి వారిని జైలుకు పంపించే అవకాశాలు కూడా ఉంటాయన్నారు. వృద్ధుల అనుభవాలు భవిష్యత్ తరాలకు నిఘంటువు లాంటి వన్నారు. యువత సీనియర్ సిటిజెన్ ఓటర్లను స్ఫూర్తిగా తీసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యం పొందిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు తహశీల్దార్ లీలారాణి, ఆరోవ చక్రి, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్ కుమార్

అనుకున్నదొక్కటి అయినదొక్కటి.. బోల్తా కొట్టారు రైతన్నలు..

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రీ సర్వే పథకం రైతన్నల్లో నిరాశ కలిగించనుందని గ్రామీణ ప్రాంత వృద్ధ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటి నుండో వ్యవసాయ భూములు తమ ఆధీనంలో ఉండగా రబీ, ఖరీఫ్ మెట్ట పంటలు పండించుకుంటూ తరతరాలుగా నుండి భూములను నమ్ముకుని ఉన్న చిన్న సన్నకారు రైతులు ఆనాదీన, డి పట్టా, బైనామిల్, సెటిల్మెంట్ భూములను కొనుగోలు చేసిన, వారసత్వంగా ఉన్న భూములకు ప్రభుత్వ సర్వేయర్ల ద్వారా రీ సర్వే నిర్వహించి వారి పాత రికార్డుల ప్రకారం, ప్రభుత్వం లబ్ధిదారునికి ఇచ్చిన నోటీసులు ప్రకారం భూమికి కొలతలు వేసి సరిహద్దుల్లో ఉన్న రైతులకు ఎలాంటి తగాదాలు లేకుండా ప్రభుత్వ సర్వేయర్లు , వీఆర్వోలు తమ భూములకు తప్పులు లేకుండా కొలతలు వేసి ఈ పాస్ బుక్ ఇస్తారని ఆశపడ్డ చిన్న సన్నకారు రైతులకు నిరాశ కలిగించనుందని ఆయా గ్రామాల్లో ఉన్న రైతన్నలు వాపోతున్నారు. మండలంలో తహశీల్దార్ ఆదేశాలతో సర్వేయర్లు గ్రామీణ ప్రాంతాలకు వచ్చి ఒక ప్రాంతంలో ఉన్న సర్వే నెంబర్లు సంబంధించిన రైతులు ఉన్నా లేకపోయినా వారిష్టానుసారంగా రీ సర్వేలు నిర్వహించి వెళ్లారని, మరొక సర్వేయర్ల టీం వాళ్ళు వచ్చి ఇరువైపుల భూములున్న రైతుల సమక్షంలో సర్వే రాళ్లను ఏర్పాటు చేయకుండా ఇరువర్గ రైతులు లేకుండా రాళ్లు నాటడం వల్ల భూ సమస్యలు అధికమయ్యే పరిస్థితి ఉందని రైతులు అంటున్నారు. రైతులకు ముందస్తు సమాచారం లేకుండా సర్వే నంబర్ల విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణం రావడం, లేదా తక్కువ విస్తీర్ణం ఈ పుస్తకాల్లో నమోదు కావడంతో చిన్న సన్నకారు రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని సంబంధించిన అధికారులకు తెలిపిన సరైన సమాధానం లేక దాటవేసే ధోరణితో మాట్లాడుతున్నారని దీనిపై ఉన్న అధికారులు స్పందించాలని కోరుతున్నారు.



ఈ పాస్ బుక్ లో రెండు రెట్లు అధిక భూమి

నాకున్న భూమికంటే రెండు రెట్లు అధికంగా ఈ పాస్ బుక్ లో వచ్చింది.. అంతాతప్పుల తడకగాఉంది.

- నక్కల గోపాలయ్య, రైతు, పాలకొండ సత్రం.

3 నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం : ఎంపిడివో

ప్రజాశక్తి -సత్యవేడు: తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో ఈ నెల మూడవ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం అవుతుందని స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలో జగనన్న సురక్ష నిర్వహణాన్ని సంబంధిత గ్రామ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం తోపాటు అవగాహన కల్పిస్తారన్నారు. జగనన్న సురక్ష క్యాంపు తేదీకి 20 రోజులు ముందే మొదటి సర్వేను గ్రామ వాలంటీర్లు వారి పరిధిలోని ఇండ్లకు వెళ్లి పూర్తి చేస్తారన్నారు. అనంతరం సంబంధిత ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు, ఇతర ఆరోగ్య సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహిస్తారని దీని ఆధారంగానే గుర్తించిన వ్యాధిగ్రస్తులకు ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో వైద్య నిపుణులు మరోసారి పూర్తి స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. దీంతో పాటు ఆపరేషన్లు అవసరమైన వారికి ఆసుపత్రులకు సిఫారు చేసి ఆరోగ్యశ్రీ లో వైద్యం చేస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష మండలంలో మూడవ తేదీ పెద్దఈటిపాకం పంచాయతీ రాచపాలెంలో,నాలుగవ తేదీ కాళ్లకూరు, ఐదవ తేదీ అరూరు, ఆరవ తేదీ సత్యవేడు వన్, ఏడవ తేదీ పిపిపురం, పదవ తేదీ రాజగోపాలపురం,11వ తేదీ చిరుసంబుదూరు,12వ తేదీ మదనంబేడు,13వ తేదీ సత్యవేడు నాలుగు,16వ తేదీ కామమానాయుడుపేట,17వ తేదీ ఆకులేటి మంగాపురం,18వ తేదీ కన్నవరం,19వ తేదీ చెరివి,20వ తేదీ సత్యవేడు 2, 24వ తేదీ సత్యవేడు మూడు,25వ తేదీ ఇరుగుళం సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహిస్తారని ఆయన వివరించారు. వ్యాధిగ్రస్తులు తగిన వైద్యం చేయించుకోవడానికి చక్కటి వేదిక జగనన్న సురక్ష క్యాంపులని,మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎంఎస్ స్వామినాథన్కు ఘన నివాళి

ప్రజాశక్తి- రేణిగుంట: హరిత విప్లవ పితా మహుడు, భారతదేశ అన్నదాత, వ్యవసాయ శాస్త్రవేత్త పద్మవిభూషణ్ డాక్టర్ ఎం ఎస్ స్వామినాథన్ కు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రేణిగుంట ఎయిర్పోర్టు వద్ద ఉన్న గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంతాప సభలో జనవిజ్ఞాన వేదిక తిరుపతి జిల్లా కార్యదర్శి సి రెడ్డప్ప మాట్లాడుతూ " కరువుకాటకాలతో, ఆహారం లేక ఆకలితో లక్షలాది మంది ప్రజలు మరణించడంతో స్పందించిన 18 ఏండ్ల స్వామినాథన్ డాక్టర్ చదువు వదలి అగ్రికల్చర్ చదువు కోవడం, అహర్నిశలు పరిశోధనలతో ఆకలి దేశాన్ని అందరికి ఆహారధాన్యాలు అందించి ఇతర దేశాలకు ఎగుమతి చేసేవిధంగా చేయడం అసలైన దేశభక్తి అన్నారు. ఓ వెంకట రమణ మాట్లాడుతూ ఆహారధాన్యాల అధికోత్పత్తి సాధించిన స్వామినాథన్ రైతు భాంధవుడయ్యారన్నారు. రైతుకు కనీసమద్దతు ధర ప్రభుత్వమే ఇవ్వాలని, ఆధునిక వ్యవసాయ



సాంకేతికతను, పరికరాలను రైతుకు ఇవ్వాలనీ, అనేక శాస్త్రీయ సిఫార్సులు చేశారన్నారు. ఈ నివాళి సభకు పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ హరిబాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తం, జనవిజ్ఞాన వేదిక మండల నాయకులు కుప్పస్వామి పీఇటీ, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్లు ఎం ఎస్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఒకరి రక్తదానంతో ముగ్గురికి ప్రాణదానం

ప్రజాశక్తి -గూడూరు రూరల్: అన్ని దానాల కన్నా గొప్పది రక్తదానమని తీగల కృష్ణారెడ్డి అన్నారు. రక్తదానం పట్ల అపోహలు వీడాలని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయొచ్చని, ఎటువంటి నష్టం లేదని తెలిపారు. ఒక్కసారి రక్త దానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. వాకాడు మండలం దుగరాజపట్నం గ్రామంలో సోమవారం అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం, అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకొని జేఎస్పీ వాకాడు మండల అధ్యక్షుడు రౌతు శివ కుమార్ సమక్షంలో కొప్పోలు మహేష్ బాబు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తీగల చంద్రశేఖర్ విశిష్ట అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరం ప్రారంభించారు. రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన యువకులను అభినందించారు. చెడు వ్యసనాలు జోలికి పోకుండా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ముందు కొచ్చిన ప్రతి ఒక్కరికీ పాదాభివందనం అని తెలిపారు. సమాజం పట్ల సేవా దృక్పథంతో ముందుకెళుతున్న జనసైనికులను



రక్తదానం చేస్తున్న దాతలు

అభినందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది రక్త దానంపై అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు అతిథులు, రక్తదాతలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. వాకాడు మండలంలో జనసేన సభ్యత్వాలు లక్ష్యానికి మించి అధిక సంఖ్యలో చేసినందుకు జేఎస్పీ వాకాడు మండల అధ్యక్షుడు రౌతు శివకుమార్ ను తీగల చంద్రశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. రౌతు శివకుమార్ చేతుల మీదుగా రక్తదాతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో చిట్టమూరు అధ్యక్షులు క్రాంతి, అక్బర్ కుమార్, ఇంద్ర వర్ధన్, మారుబోయిన కార్తీక్, కలవకూరి శ్రీనివాసులు, ముంగమూరి అఖిల్ యాదవ్ ముంగమూరి సుధీర్ యాదవ్ కొనిగేటి చరణ్, కొప్పోలు సుమన్, ముంగమూరి అశోక్ యాదవ్, అల్లం గుణశేఖర్, తోగోరు వేణు పెద్దఎత్తున యువకులు పాల్గొన్నారు.

నందిమంగళం దళితవాడలో చెత్తకుప్పలతో స్వచ్ఛభారత్: సిపిఎం

పజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపాలిటీలోని 13 వ వార్డు నందిమంగళం దళిత వార్డులో 14వ వార్డు షాపు వీధిలో ఎక్స్టెన్షన్ లో గత పది రోజులైనా చెత్తకుప్పలలో కుండీలు నిండాయన్నారు. సచివాలయం స్కూల్ఉన్నాయని, చిన్నపిల్లలు ఉన్నా పట్టించుకోవడం లేదని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం అన్నిచోట్ల స్వచ్ఛభారత్ నిర్వహణలో భాగంగా మున్సిపల్ అధికారులు దళితవాడ వివక్షతో చూపుతున్నారన్నారు. ఇప్పటికే పక్కనే స్కూల్లో ఉన్న పిల్లలకు జ్వరాలు వచ్చి ఇబ్బందులు పడుతుంటే అధికారులకు విన్నవించినా సచివాలయ వారికి విన్నవించినా పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ శ్రమదానం చేయాలని సెల్ ఫోన్ లో కూడా అడ్వర్టైజ్మెంట్ ఇచ్చినా మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉన్నట్టు అనిపిస్తుందన్నారు . ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి 27 వార్డులలో పరిశుభ్రత చేయించాలన్నారు. నేను పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని తెలిపారు

నేడు మాంసం విక్రయాలు నిషేధం: కమిషనర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2వ తేదీన (సోమవారం) పుత్తూరు మునిసిపాలిటీ పరిధిలో ఎక్కడా మాంసం దుకాణాలు తెరవరాదని, విక్రయాలు నిర్వహించకూడని పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కే ఎల్ ఎం రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నిబంధనలు అతిక్రమించి హోటల్ దుకాణాలలో మటన్ స్టాల్ లో , విక్రయిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

దివ్యాంగులకు సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్ ఆడిటోరియంలో సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఫల సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి డిఆర్డబ్ల్యు కళాశాల అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సిద్దారెడ్డి జనార్దన్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని వారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ప్రతినెల దివ్యాంగులకు ఫల సరుకులను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శారదమ్మ , శివరామిరెడ్డి , ప్రతాప్ రెడ్డి, హరినాథ్ రెడ్డి సురేష్ రెడ్డి, కిషోర్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న కార్మికులు

బాబుకు అండగా కార్మికులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఆదివారం టిడిపి అనుబంధ టిఎన్టియుసి విభాగం కార్మికులు రిలే దీక్షలో పాల్గొన్నారు. తట్టా, బుట్ట, పార, పలుగు చేతబట్టి జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజకీయ వేధింపులు ఎన్నో రోజులు సాగవనీ, త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తారని, జగన్ కు ఓటమి రుచి చూపిస్తారంటూ స్పష్టం చేశారు.

వేగంగా ఆలయ పునర్నిర్మాణ పనులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులను వేగంగా నిర్వహిస్తున్నారు. తిరుపతి ఈస్ట్ పోలీసే స్టేషన్ ఎదురుగా ఉన్న పెద్ద గంగమ్మ ఆలయాన్ని పున్నమి నిర్మించాలని టిటిడి వల నిర్ణయించింది. అందులో భాగంగా వారం రోజుల క్రితం పనులను ప్రారంభించింది. 75 లక్షల రూపా యల వ్యయంతో ఐదు నెలలు ఆలయ నిర్మాణీ పొన్నం నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఆలయాన్ని పూర్తిస్థాయిలో నేలమట్టం చేశారు. ఇప్పటివరకు ఉన్న ఆలయ ప్రదేశంలోనే అదే సామర్థ్యంతో సరికొత్త అంగులతో ఆలయాన్ని నిర్మించేందుకు టీటీడీ అధికారు లు చర్యలు చేపట్టారు. సంబంధిత కాంట్రాక్టర్ వేగ వంతంగా గంగమ్మ ఆలయ నిర్మాణ పనులను చేప డుతున్నారు.



వైసిపి అధ్యక్షునికి ఘన సన్మానం

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండల వైసిపి మండల అధ్యక్షులు కూనాటి రమణయ్య యాదవ్ను ఘనంగా సన్మానించారు. మండలంలోని పాత వీరాపురం గ్రామంలో వైసిపి నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. స్వీట్లు తినిపిస్తూ ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం కష్టపడిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ని అదే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైసిపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ ఎంపీటీసీ భక్తి శెట్టి, నాయకులు శ్రీమంతుల రామయ్య ఆచారి , దామోదర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణయ్య యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తన మీద ఉంచిన నమ్మకాన్ని రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తూ వచ్చే శాసనసభ ఎన్నికలలో ఎమ్మెల్యేకు అత్యధిక మెజారిటీ తెప్పించేందుకు కష్టపడి పని చేస్తానని రమణయ్య యాదవ్ తెలిపారు.



భవ్య శ్రీ మృతి కేసును సిబిఐకి అప్పగించాలి..

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం వేణుగోపాలపురం గ్రామానికి చెందిన వడ్డే మునికృష్ణ, పద్మావతి దంపతుల కుమార్తె భవ్యశ్రీ అనుమానాస్పద మృతి కేసు సిబిఐ కి అప్పగించాలని చిత్తూరు పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి యాళ్ళ లక్ష్మీ ప్రసన్న పేర్కొన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భవ్య శ్రీ స్థానిక జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదివే అమ్మాయి ఒంటిపై దుస్తులు కూడా లేకుండా బావిలో మృతదేహమై తేలడం పలు అనుమానాలు రేకెత్తిస్తోందని ఈ ఘటనకు కారకులైన వారిని వారం రోజులు అయినా ఇంతవరకు అరెస్టు చేయకపోవడం, పెద్దలైన పోలీస్ వారు అమ్మాయిపై అత్యాచారం జరగలేదని, హత్య కాదు ఆత్మహత్య అంటూ మాట్లాడటం పలు అనుమానాలకు దారితీస్తున్నాయన్నారు. నిజనిజాలు వెలికి తీసి ఇందులో దోషులుగా తేలిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలంటే ఈ కేసును ప్రభుత్వం సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో నగిరి నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి నాగరత్న, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రజిని, పుత్తూరు మండల ప్రధాన కార్యదర్శి మోహన పాల్గొన్నారు.

ఘనంగా చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి -తిరుచానూరు: తిరుచానూరు సమీపంలోని రామానాయుడు కల్యాణ మండపంలో ఆదివారం చంద్రగిరి నియోజకవర్గ వైసిపి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున రామానాయుడు కల్యాణ మండపం వద్దకు తండోపతండాలుగా చేరుకోవడంతో వేదిక కిక్కిరిసిపోయింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి ముఖ్య నేతలు పాల్గొని వైసిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదిస్తూ ప్రసంగించారుతండ్రికి తగ్గ తనయుడుగా మోహిత్ రాజకీయాల్లో రాణించాలని మంత్రి రోజా ఆశీర్వదించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎంతో కష్టపడి పైకి ఎదిగిన వ్యక్తి అని కార్యకర్తగా జెండా మోసి ఈ స్థాయికి వచ్చారని కరుణాకర్ రెడ్డి అన్నారు. చిన్న వయస్సులో పెద్ద మనస్సు కలిగిన మోహిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రెక్కలు కష్టం మీద రాజకీయాల్లో పైకి వచ్చిన వ్యక్తి అని ఎంపీ మిథున్ రెడ్డి కితాబిచ్చారు. ఐదేళ్ల క్రితమే మోహిత్ రెడ్డి గొప్ప నాయకుడు అవుతాడని ఎమ్మెల్యే చెవిరెడ్డికి చెప్పానని ఇప్పుడు ఇక్కడ వచ్చిన కార్యకర్తలు చూస్తుంటే తనకు మోహిత్ విజయానికి ఏ మాత్రం ఢోకా లేదని పిస్తోందని మిథున్ రెడ్డి పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని తప్పక గెలిపించాలని మిథున్ రెడ్డి కోరారు.ప్రజలకు మంచి చేయడం తప్ప చెడు చేయడం తెలియకుండా తన బిడ్డను పెంచానని వ్యక్తిగా మీరు మెచ్చితే మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేని చేయాలని పాలకుడుగా కాదు సేవకుడుగా పనిచేస్తాడని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ జగనన్న స్ఫూర్తితో తండ్రి అడుగుజాడల్లో మీ అందరితో కలిసి ముందుకు వెళతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి ఎంపీ గురుమూర్తి, వైసిపి ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



వైసిపి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న నాయకులు

ముమ్మురంగా స్వచ్ఛతా 'హీ' సేవా

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని చిందేపల్లి, పాపానాయుడు పేట, జంగాలపల్లి, దుర్గి పేరి, ఏర్పేడు, కొత్తవీరాపురం, కోబాక, ఆమందూరు, సీతారాంపేట, ఎండి పుత్తూరు, మొదగమాల, మోదుగులపాలెం, పాత వీరాపురం, బండారుపల్లి, క్రిష్ణం పల్లె, రావిళ్ళవారి కండ్రిగ, మన సముద్రం, చిందేపల్లి, జంగాలపల్లి, పాపానాయుడుపేట గ్రామ పంచాయతీలో నిర్వహించారు.

గూడూరు టౌన్ : స్వచ్ఛత సేవాలో ప్రజలు భాగస్వామ్యం అయినప్పుడే గాంధీజీ కన్న కల స్వచ్ఛభారత్ సాకారం అవుతుందని, ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పోణకా దేవసేనమ్మ పిలుపు నిచ్చారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో గూడూరు పట్టణంలోని గడియారం స్తంభంవద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెతో ఆర్డీవో కిరణ్ కుమార్, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, క్లబ్ ల ప్రతి నిధులు పాల్గొని గడియారం స్తంభంవద్ద గంటపాటు శ్రమదానం చేపట్టారు. అంతకుముందు పరిసరాల పరిశుభ్రతపై అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఆ ప్రాంతంలో వారు కలియ తిరిగి పరిసరాలను చీపురుపట్టి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు,ఆంధ్ర మహిళామండలి,ఇన్నర్ వీల్ క్లబ్ ప్రతినిధులు డాక్టర్ రోహిణి, స్నేహలతారెడ్డి, విష్ణువందన, నాయకులు కోదండ రామయ్య, గోపాల్ యాదవ్, జమళ్ళ వాసు, సురేష్ రెడ్డి, సాయి, హాషిమ్, ముని, ఇమ్రాన్, చిన్నా, మగ్దూమ్ పాల్గొన్నారు.



గూడూరులో

గూడూరు లోని రైల్వే స్టేషన్ లో రైల్వేశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా చేపట్టారు. ముఖ్య అతిథిగా స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పోణకా దేవసేనమ్మ హాజరయ్యారు. గ్రీన్ ఇండియా, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఈఈ సురేష్, డీఎంఓ డాక్టర్ ఎస్ఎస్ కుమార్,స్టేషన్ మేనేజరు పి.వెంకటేశ్వరరావు, చీఫ్ కమర్షియల్ సూపర్ వైజర్ ఆరేటి వెంకటేశ్వర్లు, ఆర్పిఎఫ్ సీఐ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

రామచంద్రపురం: పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రూరల్ యాక్షన్ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ కార్యదర్శి చిట్టిబాబు అన్నారు. ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని వివిధ స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. మండ లంలో సి.రామాపురం, రామచంద్రాపురం, మిట్టకండిగ, కమ్మప ల్లి, వెంకటరామాపురం గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను శుభ్రం చేశారు.

వరదయ్యపాలెం: పరిసరాల శుభ్రత మన అందరి బాధ్యత అని వరదయ్యపాలెం కార్యదర్శి బసిరెడ్డి అన్నారు. ఆదివారం స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాలను శుభ్రం చేయడంతో పాటు పరిసరాల శుభ్రత వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కలిగించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగార్జున రెడ్డి, వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది, సర్పంచ్ జ్యోతి ,పాల్గొన్నారు.

గూడూరు రూరల్ : గూడూరు మండలం కందలి పంచాయతీలోని చెమిర్తిలో ఆదివారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం స్థానిక సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. స్థానిక పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్, గ్రామ ప్రజలతో కలిసి వీధులన్నీ పరిశుభ్రం చేస్తూ స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు.

రేణిగుంట : మనం నివసించే పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఓబీసీ యువసేన అధ్యక్షులు పూల వెంకటాద్రి యాదవ్ కోరారు. ఆదివారం రేణిగుంట పట్టణంలోని బీసీ సంక్షేమ వసతి గ్రహంలో విద్యార్థులతో పాటు శ్రమదానంలో పూల వెంకటాద్రి యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ వసతి గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రతి ఒక్క రూ శుభ్రతకు అధిక ప్రాధా న్యత ఇవ్వాలని పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ యన్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవ, శుభ్రత కోసం ఒక గంట శ్రమదానం లో భాగంగా ఆదివారం పుత్తూరు రైల్వే స్టేషన్, పురపాలక సంఘ మార్కెట్ వద్ద ఉన్న రోడ్డును చీపురు పట్టి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంగి హరి, వైస్ చైర్మన్ జయప్రకాష్,శంకర్, ఎంఈఓ తిరుమలరాజు, సీఎం దిలీప్ ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



పుత్తూరులో

బాలాయపల్లి : కలుషితం లేని వాతావరణం పొందాలంటే గ్రామీణ ప్రాంతం నుంచి ప్రతి ఒక్కరూ ఓ చిన్న పాత్ర వహించాలని ఈఓపిఆర్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలో స్వచ్ఛత హీ సేవా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

రేణిగుంట : సిఆర్ ఎస్ క్వార్టర్స్ లో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో సిఆర్ఎస్ సిడబ్ల్యూఎం దేవ సహాయం, శెట్టిపల్లి సర్పంచ్ వీరమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి పైగా రైల్వే కార్మికులు సిబ్బంది పాల్గొన్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు విజయ్ కుమార్, ధ్యాస నాయక్, అరుణ్ కుమార్ కాళహస్తి ధనంజయ ఇంజనీరింగ్ సిబ్బంది సత్తుపల్లి కి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : పరిశుభ్రత ఆరోగ్యానికి మూలమని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ భాగంలో హైకోర్టు ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర ప్రిన్సిపల్ జూనియర్ జానకి, కోర్టు సిబ్బంది కలిసి ఆవరణలో పరిశుభ్రత, చీపురు కట్టతో పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధు లు దరిచేరువన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్యాంపస్ : ఇన్చార్జి ప్రిన్సిపాల్ వై. గంగాధర్ రావు ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డెన్ డా. సి. వాసుదేవులు నాయుడు , డిప్యూటీ వార్డెన్ డా. సి. ఎల్. చెన్నా రెడ్డి, ఎన్ సి సి సి టిఓ పి రవికుమార్ , ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి వాలంటీర్లు, విద్యార్థులు, పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. ముందు విద్యార్థులందరూ మానవ హారం నిర్వహించి ఈ సంవత్సరం నినాదం 'చెత్తలేని భారతదేశం ' కు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయం 10 గంటలనుండి 11 గంటలవరకు పాల్గొని గంటపాటు శ్రమదానం చేసి కళాశాల మరియు హాస్టల్ లో పరిసరాలను పరిశుభ్రం చేశారు.

గజ దాడులు మళ్లీ మొదలు..

ప్రజాశక్తి - సోమల : సదుం మండలం చెరుకువారిపల్లి గ్రామపరిధిలోని పలు రైతులకు చెందిన వ్యవసాయ పంట పొలాలపై ఏనుగుల మంద దాడిచేసి తీవ్రంగా రైతులను నష్టపరిచినట్లు గ్రామస్తులు, రైతులు ఆరోపించారు. శనివారం రాత్రి ఏనుగుల మంద ఉప్పరపల్లి నుండి ఈశ్వరయ్య, బాలకృష్ణ, రెడ్డమ్మ, మోహన్ అనే రైతులకు చెందిన చెరకు తోటలను పూర్తిగా ధ్వంసం చేశాయి. విషయం తెలుసుకున్న రైతులు ఏనుగులను తరిమెందుకు టపాసులు తీసుకువెళ్లి పేల్చారు. గుంపులో నుండి రెండు ఏనుగులు రైతులు వైపు దూసుకురావడంతో రైతులు అక్కడి నుండి పరుగులు తీశారు. గంటా వారిపల్లి, గురికానివారిపల్లి గ్రామ సమీపంలో ఏనుగులు సంచరిస్తూ రైతుల పంట పొలాలను ధ్వంసం చేసి రైతులకు తీవ్రనష్టాన్ని కలిగిస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏనుగుల భారీ నుండి రైతుల పంట పొలాలు కాపాడేందుకు ప్రభుత్వం ఏనుగుల మందను ఈ ప్రాంతం నుండి దూరంగా తరిమివేయాలని రైతులు కోరుతున్నారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: TIRUPATI

I.P.NO. 04 OF 2019

Kanumuri Kodanda Rama Naidu ...Petitioner

Vs.

D.Surendra Babu & 58 others ...Respondents

NOTICE TO RESPONDENT NO. 6, 13, 17, 20, 24 TO 26, 33 AND 47

6. Rama Naidu, S/o Not known, Door No. 10/78. TUDA Plots, Royal Nagar, Tirupati Urban Mandal, Tirupati District. Mobile No. 9949244167
13. Sivaiah Naidu, S/o Not known, Door No. 10-1-80, Akuthota Street, Tirupati Urban Mandal, Tirupati District. Mobile No. 8639033269
17. Ravichandra Babu, Door No. 20-49-S2-480, Maruthi Nagar, Korlagunta, Tirupati Urban Mandal, Tirupati District.
47. Subbanarasamma, Door no. 20-49-S2-479, Maruthi Nagar, Korlagunta, Tirupati, Tirupati District.

Respondent No. 6, 13,17 & 47 are residing at Tirupati, Chittoor District.

20. Reddaiah, S/o Not known, (EL) Electrical Department, Carriage Repair Shop, South Central Railways, Settipalli Post, Renigunta Mandal, Tirupati District. Mobile No. 9966156521.
24. Suryanarayana, Employee, Mill Weight, Shop, Carriage Repair Shop (CRS), South Central Railways, Settipalli Post, Renigunta Mandal, Tirupati District. Mobile No. 8985933722.
25. Sathyaprasad, Employee, Mill Weight, Shop, Carriage Repair Shop (CRS), South Central Railways, Settipalli Post, Renigunta Mandal, Tirupati District. Mobile No. 7013564096.
26. Srinivasula Reddy, Employee, Mill Weight, Shop, Carriage Repair Shop (CRS), South Central Railways, Settipalli Post, Renigunta Mandal, Tirupati District. Mobile No. 8347513307.
33. Dharma Rao, S/o Not known, Employee, CBR Shop, Carriage Repair Shop (CRS), South Central Railways, Settipalli Post, Renigunta Mandal, Tirupati District. Mobile No. 9704821489.

Respondents No.20, 24 to 26 & 33 are residing at South Central Railways, Carriage Repair Shop (CRS), Settipalli Post, Renigunta Mandal, Tirupati District.

Sir, Notice is hereby given under section 19(2) of the Provincial Insolvency Act, that the petitioner has applied to this Court praying to adjudge him/ respondents No. 6, 13, 17, R.20, R24 TO R.26, R.33 AND R.47 as insolvent and that the said petition stands posted. So, you are hereby called upon to appear before the Hon'ble Court on 04-10-2023 at 10.30 a.m., failing which the matter will be decided exparte.

Hearing Date: 04-10-2023

//by order of court//

VELLORE BHASKAR, P.SURESH BABU

Advocate for Petitioner, Tirupati